18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 1 డిసెంబర్ 2024 | పేజీలు 10

## ముత్యపుపందిరిపై ఆదిలక్ష్మి అలంకారంలో అలమేలుమంగ




8లో



# మూడు 'ముళ్ల' బాల్యం

**జిల్లాలో పెరిగిపోతున్న బాల్య వివాహాలు**
**తూతూ మంత్రంగా అవగాహన సదస్సులు**
**సంసారాన్ని ఈదలేక ఆత్మహత్యలు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మూఢనమ్మకాలతో అభం శుభం తెలియని బాలికలకు వివాహాలు చేయడంతో పురిటి నొప్పులు భరించలేకుండా ఎంతోమంది చిన్నారులు అసువులు బాస్తున్నారు. మరి కొంతమంది బాలికలు బాల్యంలో గర్భం దాల్చడంతో శారీరక రుగ్మతలకు గురై మృతి చెందుతున్నారు. బాల్యంలో వివాహాలు చేసుకోవడంతో సంసారం ఈదలేక, అత్త మామలు పెట్టే చివాట్లు భరించలేకుండా ఎంతోమంది తెరపైకి రాకుండా ఆత్మహత్యలు చేసుకున్న సంఘటన సైతం ఉన్నాయని పలువురు చెబుతున్నారు. బాల్య వివాహాలు జరిగిన అమ్మాయిలు పరిస్థితి అత్యంత దుర్భరంగా తయారయ్యింది. వారు సంసారం, కుటుంబం, పిల్లల బరువు బాధ్యతలు, మరోవైపు ఆరోగ్య సమస్యలతో కొట్టి మిట్టాడుతున్నారు. బాల్యంలో తన ఆరోగ్య సమస్యలను భర్తకు చెప్పుకోలేక పెద్ద పెద్ద ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. బాల్యంలో సంసార బాధ్యతలు మోయలేక, అత్తమామల ద్వారా చివాట్లు పెట్టించుకుంటూ కొంతమంది నరకయాతనకు గురవుతున్నారు. మరి కొంతమంది బాలికలు బాల్యంలో చేసినతప్పులను సరిదిద్దుకోలేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు పలువురు తెలియజేస్తున్నారు. ఇటువంటి విధానాలకు స్వస్తి పలకి, బాల్య వివాహాలను అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గగ్గోలు పెడుతున్నప్పటికీ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన సంబంధిత శాఖ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో బాల్య వివాహాలు చాప కింద నీరు లాగా జరిగిపోతున్నాయి. బాల్యవివాహాలను అరికట్టాలని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న మరోపక్క బాల్యవివాహాలు జరిగిపోతుండడంతో వివాహాలసంఖ్య జిల్లాలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. గ్రామాల్లోనే కాకుండా, పట్టణ ప్రాంతాల్లోనూ బాల్యవివాహాలను నియంత్రణ చేయలేక పోతున్నారన్న సందేహాలకు బాల్య వివాహాల

మిగతా 2లో

# ఫెంగల్ తుఫాన్‌తో గజ.. గజ..

**కలవకూరులో ఇంట్లోకి వర్షపు నీరు**
**అయోమయ స్థితిలో రైతులు**
**అప్రమత్తమైన మండల స్థాయి అధికారులు**
**ఏడతెరపి లేని వర్షంతో బిక్కు బిక్కు మంటున్న ప్రజలు**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో మండలంలోని ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. మొన్న రాత్రి నుండి ఏడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు. ఈ ఫెంగల్ తుఫాన్ వర్షానికి మండలంలోని రోడ్లు అన్ని జలమయంతో పాటు బురదమయమయ్యాయి. ఇందులో భాగంగా గుర్రపుతోట నుండి పాలచురు మీదుగా ఉన్న రోడ్డు వర్షానికి బురదమయం అయ్యింది. దీంతో వానహచోదకులు ఆ రోడ్డుపై రావాలంటే భయ బ్రాంతులకు గురవుతున్నారు. శిరసనంబేడు చెక్‌పోస్ట్ నుండి చెన్నప్పనాయుడుపేట మీదుగా చెంబెడు, పునబాక గ్రామం వరకు ఉన్న ఆర్ అండ్‌బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రోడ్డు మార్గం కాస్త మృత్యు మార్గంగా మారింది. రోడ్డుపై అడుగుకడుగుకి గుంతలు ఉండడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది ఎదురుకుంటున్నారు. ఈ ఫెంగల్ తుఫాన్ వల్ల మండలంలోని కలవకూరు గ్రామంలోని ఓ ఇంటిలో వర్షపు నీరు చేరడం వల్ల ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో భారీ ఎత్తున గాలులు వీచడంతో పూరిళ్లు నెలకొరిగింది. దీంతో ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులను మండల స్థాయి అధికారులు ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం...** నిన్న రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలు

మిగతా 2లో

## 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పెండింగ్ ద్వైపాక్షిక అధికారుల కమిటీ తొలి సమావేశం

**కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్.. సమావేశం విజయవాడకు మార్పు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నీరబ్‌కుమార్ ప్రసాద్, శాంతి కుమారి డిసెంబర్ 2న జరగబోవు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పెండింగ్ ద్వైపాక్షిక అంశాలపై నిర్వహించనున్న అధికారుల కమిటీ తొలి సమావేశం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుతో కలిసి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల డిసెంబర్ 2న జరగబోవు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పెండింగ్ ద్వైపాక్షిక అంశాలపై నిర్వహించనున్న అధికారుల కమిటీ తొలి సమావేశం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఇరురాష్ట్ర ఉన్నతాధికారుల సంయుక్త సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉమ్మడి ఆం.ప్ర రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. సమావేశం శ్రీపద్మావతి అతిథి గృహం తిరుపతిలో నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, లైజన్ అధికారులు వారికి కేటాయించబడిన ఐఏఎస్ ఉన్నతాధికారుల రిసెప్షన్, వసతి తదితర ప్రోటోకాల్ విధులను, ఇతర విధులును జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ, ఆర్థికశాఖ, కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కార్మిక, ఫ్యాక్టరీల శాఖ, రెవెన్యూ (ఎక్సైజ్) హెూంశాఖ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారన్నారు. ఇందులో ఉమ్మడి ఆం.ప్ర రాష్ట్రానికి చెందిన సుమారు 20 మంది ఐఏఎస్, నలుగురు ఐపీఎస్ అధికారులు, సెక్రటేరియట్ అధికారులు పాల్గొననున్నారన్నారు.



**డిసెంబరు 2న జరగబోవు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన పెండింగ్ అంశాలపై నిర్వహించనున్న అధికారుల కమిటీ తొలి సమావేశం తిరుపతిలో జరగాల్సి ఉండా తుఫాన్ కారణంగా విజయవాడకు మార్పు చేశారు. తిరుపతి జిల్లా యంత్రాంగం తుఫాను సంబంధిత కార్యక్రమాలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.**

## జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో
# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నైరుతి బంగాళాఖాతం మీదుగా ఫెంగాల్ తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా అధికారులను, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. వాతావరణ శాఖ వారి హెచ్చరికలతో జిల్లాలో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.విధ్యాధరి జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసిల్దార్‌లు ఎంపీడీఓలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగుసూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా చెరువుల కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు వంకలు కాలువల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూం 9491077356, వ్యవసాయ, ఉద్యానవన



మిగతా 2లో

## స్వామి దర్శన భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** స్థానికులకు ఈనెల మూడో తేదీన శ్రీవారి దర్శనం అవకాశం కల్పిస్తూ టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది, ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకొని శ్రీవారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే ఆరణి తెలిపారు. స్వామి దర్శనం పొందేందుకు సోమవారం ఉదయం నుంచి టిటిడి రూపంలో జారీ చేస్తున్నట్లు చెప్పారు. నగరవాసులు మహతి ఆడిటోరియంలో, తిరుమలవాసులు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాలులో మంగళవారం ఉదయం ఐదు గంటల నుంచి దర్శన టోకెన్లు పొందవచ్చన్నారు.



దర్శన టోకెన్లకు వెళ్లే స్థానికులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకుని టోకెన్లు పొందొచ్చని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే టిటిడి స్థానికులకు ఈ అవకాశం కల్పించాలని గుర్తు చేశారు. తిరుపతి, తిరుమల, తిరుపతి రూరల్, రేణిగుంట చంద్రగిరి ప్రాంత వాసులకు కూటమి ప్రభుత్వం శ్రీవారి దర్శన భాగ్యం కల్పించడం గొప్ప విషయమన్నారు. శ్రీవారి దర్శనం పునరుద్ధించడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, సభ్యులు టిటిడి అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతులు తెలిపారు.

## దళితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాము శనివారం రోజున ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మానిటరింగ్ కమిటీ చైర్మన్ రామయ్య అధ్యక్షత వహించి దళితులందరూ మీ మీ సమస్యలను ఈ సమావేశంలో తెలపాలని కోరారు అదేవిధంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు మీ శాఖలలో దళితులకు అందే సంక్షేమ పథకాలను ఈ సమావేశంలో వివరించాలని కోరారు అధికారులు వారి వారి శాఖలో జరిగే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దళితులకు వివరించారు. తెలిపిన సమస్య లను వచ్చే సమావేశంలోగా పరిష్కరించే విధంగా అధికారులు చొరవచూపా లని కోరారు. తాసిల్దార్ రాము మాట్లాడుతూ సభ్యులు తెలిపిన అన్ని అంశాలను పరిష్కరించ డం కొరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి వైస్ చైర్మన్ జీవనజ్యోతి కమిటీ సభ్యులు అశోక్ శ్రీనివాసులు వెంకటరమణ, చిన్నప్ప, కృష్ణప్ప, అంజన్న పాల్గొన్నారు.



## ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు ప్రాంతీయ వైద్యశాలలో మేరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొ న్నారు. శనివారం గూడూరు ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 16వ నంబర్ జాతీయ రహదారి సమీపంలో ఉన్నందున మెరుగైన ట్రామాకేర్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. ఛైర్మెన్‌గా హాస్పిటల్‌లో కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీన, కమిటీ సభ్యులతో మొదటి సమా వేశం ఏర్పాటు చేసి హాస్పిటల్ డెవలప్మెంట్‌కు తీసుకోవలసిన అజెండాల తీర్మానాలపై చర్చించారు.



## ఏజిఎస్ హెల్త్‌కేర్‌కు 48 మంది ఎంబియూ ఫార్మసీ విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలకు చెందిన 48 మంది విద్యార్థులు ఏజిఎస్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎంపికైనట్లు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మల్లికార్జున్ తెలిపారు. ఏ రంగంపేట సాయినాథ్ నగర్ లోని ఎంబీయూ ఫార్మసీ కళాశాల ఆవరణలో ఏజిఎస్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో నిర్వహించిన పోటీ పరీక్షలకు ఎంపీయూ ఫార్మసీ కళాశాలకు చెందిన 48 మంది విద్యార్థులు ఎంపిక కాగా వీరికి నియామక పత్రాలను అందజేశారు. ప్రాంగణ ఎంపికలకు ఎంపికైన విద్యార్థులకు మోహన్ బాబు యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌లు ఆచార్య నాగరాజ రామారావు,ఆచార్య కరుణాకరన్, రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, ఫైనాన్స్ డైరెక్టర్ రవి శేఖర్‌లు కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు.




## ఎయిడ్స్ వ్యాధికి నివారణే మార్గం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని నివారణే మార్గమని పుత్తూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమౌళి అన్నారు. డిసెంబర్ ఒకటో తేదీ నివారణ దినం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటే అనేక రోగాల సమూహమని, దీనికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గం అన్నారు. .అనంతరం వర్షంలోనే ర్యాలీ నిర్వహించారు. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహు మతులు అందజేశారు. పలువురు వక్తులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని అరికట్టే అంశా లను సూచించారు. అలాగే ఎయిడ్స్ రోగులను అవమాన పరచరాదని ఆదరించాలని వక్తలు కోరారు. ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య ఆర్ఆర్సి కన్వీనర్ డాక్టర్ షర్మిల, ఎన్సిసి అధికారి డాక్టర్‌శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాసులు, బాబురావు దేవకి, పాల్గొన్నారు.



## మూడు 'ముళ్ళ' బాల్యం

(మొదటిపేజీ తరువాయి)

సంఖ్య రుజువులు చేస్తున్నాయి. మాత శిశు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసి వాటిని ఆచరించడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ బాల్య వివాహాల తంతు ఆగకపోవడంతో పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం ఉదాసీన వైఖరి కారణంగా బాల్య వివాహాల సంఖ్య పెరిగిపోతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూఢనమ్మకాలతో తల్లిదండ్రులు తమ పిల్లలు ఎదగని వయసులో వివాహాలు జరిపించడం ఒక ఎత్తు అయితే, ప్రేమ మోజులో పడి మరి కొంతమంది బాలికలు బాల్యవివాహాలు చేసుకుంటున్నారు. దీంతో చిత్తూరు జిల్లాలో 618మంది గర్భవతులు, బాలింతలు ఉన్న ట్లు అధికారులు గణాంకాలతో చెబుతున్నారు. కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 30మంది గర్భవతులు, బాలింతలు ఉన్నా రని సంబంధిత శాఖ అధికారులు మండల సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. బాల్యవివాహాలు జరగకుండా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని బాల్య వివాహాలను అరికట్టి బాల్యానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావి వర్గం భావిస్తోంది.

## ఫెంగల్ తుఫాన్‌తో గజ.. గజ..

(మొదటిపేజీ తరువాయి)

ఫెంగల్ తుఫాను పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని స్థానిక తాహసిల్దార్ ద్వారకనాథరెడ్డి,ఎస్ఐ నాగరాజు మండల ప్రజలకు సూచించారు,తుఫాను కారణంగా భారీ వర్షాలు వచ్చే అవ కాశం ఉండడంతో స్వర్ణముఖినది నీటి ప్రవాహం ఎక్కువవుతుంది. కలవకూరు పుల్లూరు మధ్యలో ఉన్న వంతెనపై కప్పగుంట కండ్రిగ సమీపంలో ఉన్న వంతెనపై నీటి ప్రవాహం ఎక్కువవుతుంది. ఆ వంతెనలపై ప్రజలు ప్రయాణించేటప్పుడు జాగ్రత్త వహించాలని తెలిపారు. స్వర్ణముఖి నదితీర ప్రాంతల గ్రామల ప్రజలకు సంబంధిత అధికారులందరూ అందుబాటులోఉండాలన్నారు, తుపాను కారణంగా విద్యుత్ స్తంభాలు వైర్లు తెగి కిందపడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. పంట పొలాల్లో ఉన్న విద్యుత్ వైర్లు మోటార్లు దగ్గర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, విద్యుత్ సమస్య ఏదైనా ఉంటే వెంటనే విద్యుత్ ఏఈకి సమాచారం ఇవ్వాలని తెలిపారు,మండల ప్రజల సైతం ఫెంగల్ తుఫాను వల్ల అప్రమత్తంగా ఉండాలని వర్షం కారణంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులు దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్, ఎస్సై కోరారు.

**రైతులు అప్రమత్తం అవ్వాలి...** ఏడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి వీదురు గాలులకు మండలంలో ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రవీణా అన్నారు. తుఫాన్ ప్రభావంతో రైతులు తొందరపడి నాట్లు వేయరాదన్నారు. అదేవిదంగా పొలాల్లో ఎక్కువ ఉన్న నీరును పైరు దెబ్బతినకుండా నీటిని తీసివేయాలని తెలిపారు. ఫెంగల్ తుఫాన్‌తో రైతులు ఏమైనా సమస్యలు ఎదురుకున్నట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.

## జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో
## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడా పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు పాడి రైతులకు అవగాహన పెంచాలని వాటి సంరక్షణ బాధ్యత పూర్తిగా చూసుకునేలా తెలియజేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమ త్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విపత్తు సమ యంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబం ధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్‌సిలలో సకాలంలో డాక్టర్లు వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని అవసర మైన మందులను అందుబాటులో ఉండాలని ఈ దిశగా పనిచేయాలని డిఎంఅండ్‌హెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. పూరి గుడిసెలు, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అక్కడ వారిని పునరావాస కేంద్రాలకు తరలించేలా సమీపంలోని పాఠశాలలు, కళాశాలలను పునరావాస కేంద్రాలుగా గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండడంలో భాగంగా మండ లాల వారీగా కల్వర్టులు, బ్రిడ్జిలు, కాజ్‌వేల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విపత్తును తెలియజేయడానికి కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356 ఫోన్ చేయవలసిందిగా సూచించారు.

## ముందుతూ జాగ్రత్తతో ఎయిడ్స్ మరింత దూరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ం** ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ముందస్తు జాగ్రత్తలతో వ్యవహరిస్తే ఎయిడ్స్ మహమ్మా రిని మరింత దూరం చేయొచ్చని శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ తెలిపారు. డిసెంబర్ 1న ఎయిడ్స్‌డే పురస్కరించుకుని శనివారం శ్రీపద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి మానవహారాన్ని చేపట్టారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ మాట్లాడుతూ ఎయిడ్స్ హెచ్‌ఐవి వైరస్ ద్వారా సంక్రమిస్తుందన్నారు. వ్యక్తిగత క్రమ శిక్షణ, అలవాట్ల వలన ఇటువంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్-1 ప్రోగ్రాం అధి కారిణి డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ వ్యాధులు వచ్చినతర్వాత బాధపడే కంటే రాకుండా ముందుకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్-2 ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ దివ్యవాణి మాట్లాడుతూ విద్యార్థిదశ నుంచి జబ్బులుపై అవగా హన కల్పించడమే మానవహారం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్.మల్లేశ్వరి దేవి, డాక్టర్ కె.వి పద్మజ డాక్టర్.డాక్టర్ .నలిని, డాక్టర్.కుమిదిని, డాక్టర్.కస్తూరి, సుధాకర విద్యార్థినులు పాల్గొన్నారు.




## పింఛను సొమ్ముతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినా ఎన్టీఆర్ భరోసా పథకంలో పింఛన్ సొమ్ము ఒకరోజు ముందుగా అందుకున్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందభాష్పాలు చూడడం తనకు ఆనందంగా ఉందని జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, లబ్ధిదారు లకు ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫెంగాల్ తుఫాను కారణంగా వర్షాలు ఉధృతంగా కురుస్తున్నా కుడా లబ్ధిదారులకు పింఛను పంపిణీ చెయ్యడం ద్వారా వారి కళ్లలో ఆనందం చుడడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్లో సామాజిక భద్రత పింఛను పథకాన్ని ప్రవేశపెట్టింది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఇందులో భాగంగానే దివంగత ఎన్టీఆర్ ముఖ్యమంత్రి హాయంలో నెలకు 35రూపాయలు పింఛను అందించ గా చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే 75 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అయితే 2004 ఎన్నికల ప్రచారంలో పింఛను రెండు వందల రూపాయలు చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ఆర్ అధికారం లోకి రాగానే 25 రూపాయలు మాత్రమే పెంచినట్టు ఆయన గుర్తు చేశారు. కానీ 2014లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం తర్వాత పింఛను 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పాదయాత్ర నేపథ్యంలో పెన్షన్లను 3000కు పెంచుతానని వైసీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న అధికారంలోకి రాగానే ఏడాదికి 250 రూపాయలు పెంచి మోసం చేసినట్టు ఆయన తెలి పారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం కాగానే ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఏకంగా మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయలకు పింఛన్ సొమ్ము పెంచినట్టు ఆయన చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము అందించడంతోపాటు వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతోందని తెలిపారు. ఇదే కాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని దసలవారీగా అమలు చేయడం జరుగు తుందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగినట్టు ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## వానలోనూ పెన్షన్ల పంపిణీ



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తెల్లవారుజాము నుంచే తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, స్థానిక సచివాల అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. ఫెంగల్ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో సమాచారం అందించాలన్నారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి-ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పెంగల్ తుఫాను పట్ల గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ హెచ్చరించారు. తుఫాను ప్రభావం కారణంగా వాగులు, వంకలు, నదులు ప్రవహించే ప్రమాదం ఉందని, ప్రజలు తమ ప్రయాణాలను రద్దు పరచుకుని ఇళ్లల్లో క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగాల్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు. ఈదుర గాలులు రానున్న నేపద్యంలో సూళ్లూరుపేట నియోజక వర్గంలోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. ఎన్.విజయశ్రీ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉన్న ప్రజలు ఎక్కడైన వాగులు నదులు, వంకలు పొంగుతున్నప్పుడు ప్రజలు అధికారులకు సకాలంలో సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా బాలింతలు 'గర్బ వతులు 'చిన్న పిల్లుల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సూళ్లూరుపేట, నాయుడుపేటలో కార్యాలయంను సంప్రదించాలని తెలియచేశారు.



## నీట మునిగిన మిర్చి.. దిక్కు తోచని స్థితిలో రైతులు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం పరిధిలోని మంగళంపాడు, ఉచ్చూరు, ఉగ్గుమూడి, మతకామూడి గ్రామాల్లో సుమారు 300 ఎకరాలు మిర్చి నీట మునిగింది. దీంతో మిర్చి రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. 1ఎకరా మిర్చి సాగు చేయాలంటే కనీసం ఒక లక్ష రూపాయిలు పైన పెట్టుబడులు పెట్టాల్చిందె ప్రస్తుతం మిర్చి నాట్లుకి ఎకరాకి సుమారు 25 వేలు ఖర్చు చేసి మిర్చి పంటలు ప్రారంభించారు. అయితే ఆదిలోనే హంస పాదం అన్న సందంగా ఈ ఫెంగల్ తుఫాన్ పుణ్యమా అంటూ కురిసిన బారీ వర్షాలకు మిర్చి తోటలు చెరువులను తలపించే విధంగా ఉండంతో రైతుల కంట్లో కారం పడినట్లు అయింది. మిర్చిని పాటించాలి అంటే ఇంట్లో పసి బిడ్డను చూసు కున్నట్లే చూడాలి. వాటికి వచ్చే తెగుళ్ళు అన్ని ఇన్ని కావు పంట చేతికి రావాలి అంటే రైతులు పడే కష్టాలు వర్ణాతీతం అలాంటి మిర్చి తోటలు నీటిలో మునిగి పోవడంతో రైతులు గుండెలు బరువెక్కి దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఫెంగల్ తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజక వర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. అంతేకాకుండా ఎవరైనా అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రాకుండా వాహనాలల్లో ప్రయాణించరాదని తెలిపారు. నాలుగు మండలాలు ఏదైనా సమస్య వస్తే టోల్ ఫ్రీ నెంబర్లు శ్రీకాళహస్తి పట్టణం 9491706316. శ్రీకాళహస్తి మండలం 7032178191. తొట్టంబేడు మండలం 91820 31426. ఏర్పేడు మండలం 9441855838. రేణిగుంట మండలం 8367090320 నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయవచ్చని తెలిపారు. అంతేకాకుండా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న పలువురు అధికారులు ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు అందుబాటులో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## తుఫాను నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండండి

### లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ పి నరసింహ ప్రసాద్ కంట్రోల్ రూమ్ నెంబరు 98499 07885

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో నగరపాలక పరిధిలోని అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలతో నగరంలోని లోతట్టు ప్రాంతాల పరిస్థితిని కమిషనర్ పరిశీలించారు. నీవానది పరివాహక ప్రాంతాలైన వీరభద్ర కాలనీ, తెనబండ, కైలాసపురం ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఇంజనీరింగ్, ప్రజారోగ్య శాఖ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో, నీవా నది పరివాహక ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వచేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మేజర్, మైనర్ డ్రైన్లలో అడ్డంకులు లేకుండా చూడాలన్నారు.



అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు వీలుగా రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేశారు. నగరపాలక కార్యాలయంలో 24 గంటల పని చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. వర్షాలతో ఏమైనా అత్యవసర పరిస్థితుల తలెత్తినప్పుడు ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 9849907885 సమాచారం ఇవ్వాలన్నారు. కమిషనర్ వెంట డీఈలు వెంకట రమణ, శ్రావణి, ఎఈలు ఉన్నారు.

## నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు

### తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ జి.ఉషారాణి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

పాత, కొత్తల మేలుకలయికతో తెలుగు సాహిత్యానికి వినూత్న మార్గాన్ని చూపిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు అని తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ జి.ఉషారాణి పేర్కొన్నారు. చిత్తూరు నగరంలోని ఎంపీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలో శనివారం మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ జి ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పాత కొత్తల మేలుకలయికతో తెలుగు సాహిత్యానికి వినూత్న మార్గాన్ని చూపిన నవయుగ వైతాళికుడు గురజాడ అన్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గురజాడ వారు గిడుగు భాష విప్లవాన్ని కందుకూరి వారిసాహిత్య విప్లవాన్ని తనలో సమన్వయించుకొని సరికొత్త సాహిత్య విప్లవాన్ని లేవనెత్తారన్నారు. కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ జి.ధర్మమూర్తి మాట్లాడుతూ ఆనాటి సమాజంలో కన్యాశుల్క దురాచారాన్ని ఖండిస్తూ వారురాసిన కన్యాశుల్కం నాటకం, పూర్ణమ్మ ఆనాటి ప్రజలలో మార్పు తేవడానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానికులకు డిసెంబర్ 3న శ్రీవారి దర్శనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 2న (రేపు) తిరుపతి మహతి ఆడిటోరియంలో, తిరుమలలోని బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేస్తారు. టీటీడీ ధర్మకర్తల మండలి నవంబర్ 18న జరిగిన తొలి సమావేశంలో ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డిసెంబర్ 3న (మొదటి మంగళవారం) స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా డిసెంబర్ 2న సోమవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో, తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఉదయం 5 గంటలకు టోకెన్లును టిటిడి జారీ చేయనుంది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని టీటీడీ తెలియజేయడమైనది.

## వాడి వేడిగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని చైర్మన్ అలీమ్‌బాష అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాల అజెండాను మీ ముందుట పెట్టడం జరిగిందని అజెండాను ఆమోదించాలని సభ్యులను కోరడం జరిగింది. సభ్యులు రామకృష్ణ రాజు మాట్లాడుతూ పట్టణ పరిధిలో పారిశుద్ధ్య పనులకు ఉపయోగించే ట్రాక్టర్ల ట్రాలీలు రూ.90వేలు చెల్లించి అద్దెకు పెట్టుకోవాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. అదే డబ్బులకు కొత్త ట్రాలీ వస్తుందన్నారు. అదేవిధంగా పట్టణ ప్రాంతంలో నీటి సరఫరా చేయడానికి ఉన్న బోర్లు రిపేర్ చేయడానికి రూ.5వేలు నుండి రూ.6వేలు వరకు ఖర్చవుతుంటే మీరు మాత్రం అజెండాలో రూ.50వేలు, రూ.40వేలుఖర్చులు చూపడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఇదే డబ్బులకు కొత్త మోటర్లు తీసుకోవచ్చు అన్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించాలని తెలియజేశారు. అజెండాలో ఉన్న అన్ని అంశాలను ఆమోదిస్తున్నామన్నారు.

సభ్యులు త్యాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయ అవసరానికి సంబంధించిన పత్రాలు జిరాక్సు చేయడానికి అధిక మొత్తంలో మనం చెల్లించడం జరుగుతున్నదన్నారు. అలా కాకుండా సొంతంగా జిరాక్స్ మిషన్ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పట్టణంలోని హిందువులకు సంబంధించిన స్మశాన వాటికలోకి నీరు ప్రవహించి దహనసంస్కారాలు చేయడానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపి ప్రత్యేక కాలువను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. సభ్యులు మనోహర్ మాట్లాడుతూ నక్కబండ ప్రాంతంలో అనేక మంది పేదలు నివసిస్తున్నారని వారికి ఇంటి పన్ను ఏర్పాటు చేయాలని పదేపదే చెబుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు అంతేగాక 15వ ఆర్థిక సంఘం నిధులు పై ఏ సభ్యుని సంప్రదించకుండా మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తన సొంత అజెండాగా పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. నిధులు వచ్చినప్పుడు సభ్యులకు తెలియజేసి వారి వారి వార్డుల్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. పై విషయాలపై స్పందించిన కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు తెలిపిన అన్ని విషయాలను పరిశీలించి పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన పనులు గతంలో సభ్యులు తెలిపిన మేరకే ప్రధాన అంశాలను చేర్చి పనులు చేపట్టడం జరిగిందన్నారు ఏ విషయమైనా సభ్యులకు తెలిపిన తర్వాతే పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లలిత కుమారి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లాలో ఫెంగల్ తుఫాన్ ప్రభావం..

# గ్రామాల్లో నీటమునిగిన పంటపొలాలు, స్తంభించిన రాకపోకలు



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** జిల్లాలో ఫెంగల్ తుఫాన్ ప్రభావం ఎక్కువగానే ఉంది. తిరుపతి రూరల్ మండలం సాయినగర్ గ్రామపంచాయతీలో పెంగల్ తుఫాను వలన కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా పారిశుద్ధ్య పనులు చేపడుతూ శనివారం సర్పంచ్ డి.వి రమణ, కార్యదర్శి శ్రీలేఖ విస్తృతంగా పర్యటించి సహాయక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సాయినగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లిడి.వి. రమణలి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ప్రజల ఇళ్లల్లోకి నీరు వచ్చిన మరియు ఎటువంటి ఇబ్బందులు కలిగిన సహాయక చర్యల నిమిత్తం రెండు పునరావాస కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ల సహకారంతో సాయినగర్ గ్రామపంచాయతీ లో లోతట్టు ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి . శ్రీలేఖలి మాట్లాడుతూ ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని, ప్రయాణాలను రద్దు చేసుకోవాలని తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటమునిగిన పంటపొలులు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో తుఫానుతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంట పొలాలునీటిమునడం జరిగింది. అన్నదాతలో అవస్థలు పడుతున్నారు. రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు కలిగాయి. తొట్టంబేడు మండలంలో భారీ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి ప్రారంభమైన ఈ వర్షం శనివారం పగలంతా ఎడతెరిపి లేకుండా కురిసింది. వర్షం కారణంగా జనజీవనం స్తంభించి పోయింది. వందలాది ఎకరాల వరి పంట నీట మునిగింది. వాగులు విపరీతంగా పొంగడంతో గ్రామీణ ప్రాంతాలకు రాకపోకలు స్తంభించాయి. వర్షం కారణంగా ఎలాంటి విపత్తు సంభవించినా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఫెంగల్ తుఫానుతో తొట్టంబేడు మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. భారీ వర్షం కారణంగా తొట్టంబేడు మండలం రౌతుసూరమాల గ్రామ రెవిన్యూ పరిధిలో సుమారు 200 ఎకరాల వరి పంట నీట మునిగింది. అయితే ఇటీవలే ఈ పంట వేసినందున నష్టం ఉండక పోవచ్చని వ్యవసాయకశాఖ అధికారులు అభిప్రాయపడ్డారు. ఒకవేళ వరి పంట దెబ్బతింటే ప్రస్తుత నిబంధనల ప్రకారం రాయితీతో రైతులకు విత్తనాలు అందచేస్తామని వారు చెప్పారు. రౌతుసూర మాలతో పాటు మండలంలోని తెలుగుగంగ కాలువ కింద కూడా ఈ వర్షంతో వరి పంట దెబ్బ తిన్నట్లు అన్నదాతలు చెబుతున్నారు. అయితే ఈ నష్టం గురించి వ్యవసాయశాఖ అధికారులు ధృవీకరించలేదు. ఇక జోరు వర్షం కారణంగా తొట్టంబేడు మండలంలో కారాకొల్లు. చిట్టత్తూరు వాగులు విపరీతంగా ప్రవహిస్తున్నాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు ఈ మార్గాల్లో రాకపోకలు నిలిపి వేశారు. తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య తన సిబ్బందితో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ. ప్రమాదకర వాగుల వద్ద దారి మూసి వేశారు. ఇక తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు వర్షం పట్ల ప్రజలను అప్రమత్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉండి వర్ష సమాచారం ఉన్నతాధికారులకు చేరవేస్తూ వచ్చారు. తొట్టంబేడు తాహ సిల్దార్ మధుసూదన్ రావు. తొట్టంబేడు సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య. తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్. సచివాలయం సిబ్బంది. తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. వర్షం వలన ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.





# వైభవంగా స్వర్ణముఖి నదికి స్వర్ణ హారతులు

**– శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఈఓ టీ బాపిరెడ్డి**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం సందర్భంగా స్వర్ణముఖి నదికి విచ్చేసే ప్రవాహాన్ని తగ్గించాలని, గంగాదేవి మూలవిరాట్ను నది ఒడ్డున ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు వేద మంత్రాలతో అమ్మ శాంతించు అంటూ అమ్మవారికి పసుపు కుంకుమలు సారే సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. కార్తీక మాసం చివరి రోజు శ్రీకాళహస్తి స్వర్ణముఖి స్వర్ణమ్మకు హారతులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు ఘనంగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో ఎన్నడు లేని విధంగా లేజర్ లైటింగ్ షోలు, ప్రత్యేక కటౌట్లు విద్యుత్ దేవుళ్ళు ను స్థానిక ఎమ్మెల్యేని ఆకట్టుకునే విధంగా చక్కటి ఏర్పాట్లు చేశారు. శనివారం సాయంత్రం అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వర్ణముఖి నది తీరానికి తీసుకువచ్చి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక మంత్రోత్సవాలు నడుమ స్వర్ణమ్మ హారతులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు. బొజ్జల బృందమ్మ, ఈవో బాపిరెడ్డి దంపతులు. ఆలయ ఏఈఓ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు. శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక భరోసాతో మహిళలు శక్తివంతులుగా ఎదగాలి

**– సెట్విన్ సీఈఓ పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికభివృద్ధి చెంది కుటుంబాలకు భరోసాగా నిలుస్తూ శక్తివంతులుగా ఎదగాలని సెట్విన్ సీఈవో కే.మోహన్ కుమార్ పిలుపునిచ్చారు. 3 నెలలు పాటు టైలరింగ్ లో ఉచిత శిక్షణ పొందిన మహిళలల శనివారం ఎస్టి వి నగర్ లో విజ్ఞాన స్కూల్ లో ముగింపు కార్యక్రమంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళలకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో కుటుంబాలు బలోపేతంతో సంక్షేమ బాటలో నడవాలంటే మహిళల ఆసరా ఎంతో అవసరం అన్నారు. ప్రతి మహిళ స్వయం ఉపాధికి దోహదపడే శిక్షణ కార్యక్రమాలను వాటిలోని నైపుణ్యాలను అందిపుచ్చుకుని ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదగాలని కోరారు. మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణతో వారి ఆర్థిక భరోసాకు దోహదం చేస్తున్న మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సూర్యనారాయణ రెడ్డిని అభినందించారు. మరిన్ని శిక్షణ కార్యక్రమాలతో మహిళలకు భరోసా కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్ నాయుడు, సెట్విన్ కార్యదర్శి నాయక్, తలరి శిక్షకురాలు తులసి, ట్రస్ట్ కోఆర్డినేటర్ రేవంత్, మహిళలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ చేసిన : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పథకం డిసెంబరు నెలకు సంబంధించిన సామాజిక పింఛన్లను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ అందజేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు ప్రభుత్వం లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పింఛన్‌ను అందజేస్తోంది. కొత్త పింఛన్‌లు జనవరి మాసం నుంచి మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. డిసెంబర్ ఐదవ తేదీ నుంచి నూతన రేషన్ కార్డులకు. పింఛన్లకు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించనుంది. కొత్త పింఛన్‌లు రేషన్ కార్డులు కోసం అందిన దరఖాస్తులపై ఆ నెలలోనే విచారణ పూర్తి చేసి జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు పించను మంజూరు చేయనుందినీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జీ విజయకుమార్. తెలుగుదేశం నాయకులు ఎం గురవయ్య. లాంకో గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ కారణంగా అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి : తిరుపతి కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం పెంగల్ తుఫాన్ గా మారిన నేపథ్యంలో తిరుపతి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు ప్రయాణాలు చేయవద్దని, కాజ్వేలపై నీరు ప్రవహిస్తున్న సందర్భంలో పొరపాటున కూడా దాటరాదనీ, జిల్లా యంత్రాంగం అంతా కూడా ఎటువంటి ఆస్తి నష్టం, మానవ, పశు ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టి ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతూ జిల్లా కేంద్రంలో, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేసామని, సంబంధిత అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో పర్యటించి డ్రెయిన్లు ఎక్కడైనా బ్లాక్ అయిన వాటిని క్లియర్ చేయడం, ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని, కోస్తా తీర ప్రాంతాల్లో మత్స్యకారులను అప్రమత్తం చేసి సముద్రంలోకి వేటకు వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. అధికారులందరూ 24/7 వారి ప్రధాన కార్యస్థానం నందు అందుబాటులో ఉండాలని తెలిపారు. రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అప్రమత్తం చేయాలని సూచించారు. కోస్తా తీర ప్రాంతాలైన గూడూరు డివిజన్ కోట, చిల్లకూరు, వాకాడు మండలాలు, సూళ్లూరుపేట డివిజన్ నందు తడ తదితర మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. చెరువులు, కాలువల వెంబడి అధికారులు పర్యటించి కరకట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. కాజ్ వే లపై నీరు ప్రవహిస్తుంటే దాటడానికి అనుమతించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్, ఆర్ అండ్ బి పంచాయితీ రాజ్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి విపత్తును అయినా ఎదుర్కొనేందుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని, భారీ వర్షాల నేపథ్యం లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో మరియు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో సైక్లోన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ఏదైనా సహాయం, సమాచారం కోసం క్రింది నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

కలెక్టరేట్ తుఫాను కంట్రోల్ రూమ్ నెంబర్: 0877-2236007
గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8624252807
సూళ్లూరుపేట ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8623295345
తిరుపతి ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 7032157040
శ్రీకాళహస్తి ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8555003504

# తుఫాన్‌లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

**- లబ్ధిదారులు కళ్ళల్లో ఆనంద భాష్పాలు**
**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పథకంలో పింఛన్ సొమ్ము ఒకరోజు ముందుగా అందుకున్న లబ్ధిదారులు కళ్ళల్లో ఆనంద భాష్పాలు చూడడం తనకు ఆనందదాయకంగా ఉన్నట్టు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఆయన పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఫెంగాల్ తుఫాను కారణంగా వర్షాలు ఉదృతంగా కురుస్తున్నా కుడా లబ్ధిదారులకు పింఛను పంపిణీ చెయ్యడం ద్వారా వారి కళ్లలో ఆనందం చుడడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్లో సామాజిక భద్రత పింఛను పథకాన్ని ప్రవేశపెట్టింది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఇందులో భాగంగానే దివంగత ఎన్టీఆర్ ముఖ్యమంత్రి హయంలో నెలకు 35 రూపాయలు పింఛను అందించగా చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే 75 రూపాయలకు పెంచడం జరిగింది అన్నారు. అయితే 2004 ఎన్నికలు ప్రచారంలో పింఛను రెండు వందల రూపాయలు చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ఆర్ అధికారంలోకి రాగానే 25 రూపాయలు మాత్రమే పెంచినట్టు ఆయన గుర్తు చేశారు. కానీ 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం తర్వాత పింఛను 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పాదయాత్ర నేపథ్యంలో పెన్షన్లను 3000 కు పెంచుతానని వైసీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న అధికారంలోకి రాగానే ఏడాదికి 250 రూపాయలు పెంచి మోసం చేసినట్టు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం కాగానే ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఏకంగా మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయలకు పింఛన్ సొమ్ము పెంచినట్టు ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఒడుదుడుగులుగా ఉన్న పేదల సంక్షేమం అమలు విషయంలో టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము అందించడంతోపాటు వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతోందని తెలిపారు. ఇదే కాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని దసలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగినట్టు ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో

# అష్టోత్తర కలశాలు, పూర్ణాహుతి

**- ఈఓ టి బాపిరెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా స్వామి ధ్వజ స్తంభం ఎదురుగా 108 అష్టోత్తర కలిశాలు ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి దంపతులు. డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి. దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్. కర్ణాకర్ గురుకుల్. ఏ.ఈఓ లోకేష్ రెడ్డి. సివిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## వర్షంలోనే పెన్షన్ పంపిణి చేసిన ఎమ్మెల్యే నెలవల



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీ జోరు వాన, చలిగాలిని లెక్క చేయకుండా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా శనివారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోలూరులో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటో తేది ఆదివారం కావడంతో మా నాయకుడు ఒక రోజు ముందుగానే అవ్వ, తాతలకు, పెన్షన్ల పంపిణి చేయాలన్నారు. అందులో భాగంగానే ఈ రోజు పెన్షన్ కార్యక్రమం చేపాట్టామని అన్నారు. పెన్షన్ నా చేతుల మీదుగా వృద్దులకు, వికలాంగులకు, పెన్షన్ పంపిణి చేస్తుంటే వాళ్ళ కళ్ళల్లో ఆనందం చూస్తుంటే నాకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పేట మున్సిపల్ కమీషనర్ చిన్నయ్య సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, ఏ. కిషోర్ ' తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఫెంగల్ తుఫాన్ ప్రభావం

# గాలివానతో ఇరిగిన చెట్లు..

**- తొలిగిస్తున్న కమిషనర్**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్ తో సూళ్లూరుపేటలో గాలీవాన బీభత్సంగా కురవడంతో పట్టణ పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ చేరడంతో సూళ్లూరుపేట మున్సిపల్ కమీషనర్ చిన్నయ్య ' ప్రజా జీవనానికి ఎలాంటి ఆటంకం లేకుండా యంత్రాల ద్వార నీరు నిల్వ లేకుండ కాలువలను తీయిస్తూ మరో వైపు నేలకొరిగిన చెట్లను తమ సిబ్బందితో మిషన్ ద్వారా చెట్లను తొలిగిస్తూ శ్రమిస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం కార్మికులు జోరు వానలో కూడ వారి విధులను సక్రమంగా నిర్వర్తిస్తూనే ఉన్నారు. ఈ తుఫాన్ మరో రెండు ఉండంతో కమిషనర్ చిన్నయ్య ఈ దుర గాలులను సైతం లెక్క చేయకుండా ఆయన పట్టణ ప్రజల కోసం ఆయన వృత్తికి సంబంధించిన ప్రతి పనిలో తమ సిబ్బందితో మేమున్నాం అంటూ ఎప్పటికప్పుడు సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నారు.



# చిత్తూరు పార్లమెంటును టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించండి

**- చంద్రగిరి కోటను పరిరక్షించండి**
**- కేంద్ర పర్యాటక మంత్రికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**- కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ను మర్యాద పూర్వకంగా కలిసి టీడీపీ ఎంపీల బృందం**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటును టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కి విజ్ఞప్తి చేసారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. విజయనగరం రెండవ రాజధానిగా కీర్తి గడించిన చంద్రగిరి కోటను పరిరక్షించి, ఆధునిక యుగానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కేంద్ర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, టిడిపి ఎంపీల బృందం.. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఆంధ్రప్రదేశ్లోని గండికోట, రాజమండ్రి లోని హేవలాక్ వంతెన, పుష్కర ఘాట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కెటాయించిన నేపథ్యంలో..,కేంద్ర పర్యాటక మంత్రికి పుష్ప గుచ్ఛం అందించి, కృతజ్ఞతలు తెలియజేశారు. అదే సమయంలో శ్రీకృష్ణదేవ రాయల వారికి రెండవ రాజధానిగా పేరొందిన చంద్రగిరి కోటను సంరక్షించడంతో పాటు, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సహరించాలనీ వారు కోరారు. దీనికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి సానుకూలంగా స్పందించిట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ మీడి యాకు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా టిడిపి ఎంపీల బృందం ఢిల్లీలో తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తోందని చెప్పారు. ఏపీని ప్రగతి పథంలో నడిపేందుకు సహకరించాలని కోరుతూ తాము ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాల సమర్పించి, విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కేంద్ర మంత్రులు కూడా తమ విజ్ఞప్తులను మన్నిస్తూ, ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పినన్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ ఆశీర్వదిస్తారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు.

# సంక్షేమం -అభివృద్ధితో ముందుకు వెళ్తున్నాం

**-నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**

**పుత్తూరు, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, మరో వైపు నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు.. శనివారం పుత్తూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో తుడా నిధులు రు. 4.80 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆసుపత్రికు వచ్చే పేషెంట్స్, వారి అటెండెంట్స్‌కు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్ ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు..ఆసుపత్రి అభివృద్ధికు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యం పై ప్రత్యేక ద్రుష్టి పెట్టి పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ పల్లవి, తుడా క్రిష్ణా రెడ్డి, రవీందర్, మునిసిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్,పార్టీ అధ్యక్షులు జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్. ఎన్. ధనపాల్, మాజీ ఎంపీపీ అమ్ములు, పుత్తూరు మునిసిపల్ వైస్ చైర్మన్ ఆనంగి ఆనంద్,సర్పంచ్ బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.



# పక్కాగా విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు

**– నగర కమీషనర్ పి నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్బీఎస్కే స్క్రీనింగ్ పరీక్షలు పక్కాగా చేపట్టాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. శనివారం నగర పాలక పరిధిలోని శరవణపురం అంగన్వాడి కేంద్రంలో జరుగుతున్న ఆర్బిఎస్కే స్క్రీనింగ్ పరీక్షలను కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. నగరపాలక సంస్థ పరిధిలో అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. డిఫెక్ట్స్ అఫ్ బర్త్, డిసీజెస్, డెఫిషియన్సీ, డెవలప్మెంట్ డిలేస్ అంశాలను జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. పిల్లలు, విద్యార్థుల ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ దేవప్రసాదరాజుకు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రొఫెసర్ దేవప్రసాద్ రాజును నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్. విజయభాస్కరరావు సత్కరించారు. ఇటీవల దేవప్రసాద్ రాజు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు శనివారం ఆయనను వారి కార్యాలయంలో విసి ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కరరావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆర్పీ విజయలక్ష్మి పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బీసీ ఫ్రంట్ ఉపాధ్యక్షులుగా గడదేసి వెంకటరమణ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసీ ఫ్రంట్ ఉపాధ్యక్షులుగా గడదేసి వెంకటరమణను నియమించి ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి రమణమూర్తి నియామక పత్రం అందజేశారు. అమరావతి గెస్ట్ హౌస్ రోడ్ ఉండవల్లి ఆఫీస్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం పెద్దపంజాణి పంచాయితీ బొమ్మలకుంట గ్రామ నివాసి గడదేసి వెంకటరమణను బీసీల ఉన్నతి కోసం చేసిన సేవలు గుర్తించి బీసీ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కార్యవర్గం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి రమణమూర్తి వెంకటరమణకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ బీసీల సమస్యలకు సకాలంలో స్పందించి వారికి న్యాయం చేస్తానని, వారి అభివృద్ధికి పాటుపడతానని, రాష్ట్రంలోనే ఉన్నత స్థానముగా, రాజకీయం, విద్యలో, సమాజంలో బీసీల సముచిత స్థానం కోసం పాటుపడతానన్నారు. తన సేవలను గుర్తించి తనకు బీసీ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి అందించినందుకు నాయకులకు గడదేసి వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న కుప్పం ఫోటోగ్రాఫర్లు



**– తోటి ఫోటోగ్రాఫర్‌కు ఆర్థిక సహాయం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ది కుప్పం ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్. సురేష్‌కు పదహైదు వేళ రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలలోకి వెళ్తే కుప్పం మండల పరిధిలోని రాముల గుట్టచేనుకు చెందిన ఎస్.సురేష్ గత మూడు సంవత్సరాలుగా కుప్పంలో ఒక్క స్టూడియోలో భాయ్ గా పని చేస్తున్నారు. అతను డెఫ్ అండ్ డెం అయినా తన స్వయ శక్తితో కష్టపడి ఇంటిని పోసిస్తా ఉన్నాడు. ఈ నేపద్యంలో వాళ్ళ నాన్న అయిన సోమప్ప శుక్రవారము మృతి చెందారు. ఇది తెలుసుకొన్న ది కుప్పం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలుపుకొని ఆ కుటుంబానికి 15 వేళ రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శరత్,శరవణ, గురు, యుగేందర్, సురేష్,చంద్రబాబు, మనోహర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**వాకాడు మేజర్‌న్యూస్:** మండలం లోని బాలిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ ఆముదాలపాడులో శనివారం బెల్ట్ షాప్ నందు ఎన్ గోపీనాథ్ మద్యం విక్రయిస్తుండగా ఎక్సైజ్ సీఐ ప్రసాద్ అరెస్ట్ చేశారు. మద్యం విక్రయిస్తున్న గోపీనాథ్ వద్ద 10 మద్యం క్వార్టర్ బాటిల్ లను సీఐ ప్రసాద్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి గోపీనాథ్ ను అరెస్ట్ చేసినట్లు వాకాడు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

# ఫెంగల్ తుఫాన్ ప్రభావం.. జిల్లా వ్యాప్తంగా అప్రమత్తమైన పోలీసులు

**- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లి ప్రవహిచే అవకాసం ఉన్న కారణంగా ముందస్తు భద్రతా చర్యలో బాగంగా పిచ్చాటూరు అరణీయర్ ప్రాజెక్టు డ్యాంను శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు క్షేత్రస్థాయిలో పర్యటించి డ్యాం ఎత్తు, నీటి మట్టం ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకునీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వాతావరణ శాఖ సమాచారం మేరకు ఫెంగల్ తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ కోరారు.. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసులు ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా వ్యాప్తంగా పోలీసులకు ఆదేశాలిచ్చారు. వరద ముంపు వలన జల దిగ్బంధనం అయితే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడంలో పోలీసులు ఇతర శాఖల సిబ్బంది సమిష్టిగా పనిచేసి, తగిన సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈదురు గాలులతో కూడిన జోరు వానతో జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ భారీ వృక్షాలు రహదారులపై నేలకొరిగాయని, వెంటనే స్థానిక పోలీసులు అప్రమత్తమై చెట్లను తొలగించి, ప్రజా జీవనానికి సాధారణ పరిస్థితుల కల్పన కోసం ముమ్మర కృషి చేస్తున్నామన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు దయచేసి తమ ఇళ్ల నుండి బయటకు రావద్దని కోరారు. అదే సమయంలో నిస్సహాయులైన ప్రజలకు (వృద్ధులు, చిన్న పిల్లలు) స్థానిక యువకులు స్వయంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించి, తమ తోటి ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విజ్ఞప్తి చేశారు. ఏదైనా ఆపత్కాలంలో ప్రజలు వెంటనే డయల్ 112/ 8099999977 నెంబర్లను సంప్రదించి, జిల్లా పోలీసుల నుండి తక్షణ సహాయం పొందండి అని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# జోరు వానలో పారిశుద్ధ్యం పనులు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**- కంట్రోల్ రూమ్ నంబర్ 0877 2256766**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పెంగల్ తుఫాను వలన కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం తెల్లవారుజామున నగరంలోని అన్నమయ్య కూడలి, కలెక్టర్ బంగ్లా రోడ్డు, ముత్యాలరెడ్డి పల్లి, వెస్ట్ చర్చి రోడ్డు తదితర ప్రాంతాల్లో జోరు వానలో పారిశుద్ధ్య పనులను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెంగల్ తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని అన్నారు. ముఖ్యంగా రోడ్లపై వర్షపు నీరు రాకుండా కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్త, కాలువల్లో మురుగు తొలగించాలని అధికారులను ఆదేశించారు. చెత్త కుప్పలను ఉదయాన్నే తొలగించి, శుభ్రం చేయించాలని అన్నారు. పలు చోట్ల డివైడర్లు పగిలి ఉండడం, ఫుట్ పాత్ లపైన గుంతలు ఉండడాన్ని గుర్తించి వాటికి మరమ్మతులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తుఫాను వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా కంట్రోల్ రూమ్ నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని కమిషనర్ ప్రజలను కోరారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, తుడా ఈ.ఈ.రవీంద్ర, డి.ఈ.మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# సూళ్లూరుపేటలో దొంగలు హల్చల్.. మూడు చోట్ల చోరీలు...



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో రెండు చోట్ల ‘మండల పరిధిలో మన్నే ముత్తేరి సచివాలయంలో శుక్రవారం రాత్రి దొంగలు హల్చల్ ౨ వివరాల్లోకి వెళితే సూళ్లూరుపేట పట్టణం ఇసుక మిట్టలో వెలిసి ఉన్న బాలతిపురీ సుందరీ ఆలయంలో తాళాలు పగలగొట్టి అమ్మవారి కి అలంకరించిన బంగారు వడ్డానం ‘ అమ్మ వారి కనురెప్పలు. ఆభరణాలు ను దోచుకు వెళ్లారు. అంతే కాకుండా ఆలయంలో ఉన్న హుండిని పగల గొట్టి నగదును దోచుకున్నారు. రెండవది సూళ్లూరుపేట సూళ్లూరులో డీలర్ రమేష్ ఇంటిలో 2 లక్షలు నగదు బంగారు వస్తువులను దోచుకుపోయారు. 3వ ది సూళ్లూరుపేట మండలం మున్నెము త్తే రి సిక్రటరీ కార్యాలయం తలుపులు పగలగొట్టి కంప్యూటర్’ కీ బోర్డును ఎత్తుకు వెల్లినట్లు తెలిసింది. వరస దొంగతనాలు జరగడంతో పట్టణ ప్రజలు ను బెంబేలెత్తించిన దొంగలు’ వరుస దొంగతనాలను పసికట్టేందుకు పేట పోలీసులు క్లూస్ టీమ్ ను రంగంలోకి దించారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకే రోజు 3 చోట్ల చోరీలకు పాల్పడిన దొంగలను పట్టు కోనేందుకు సూళ్లూరుపేట పోలీసులకు సవాల్ గా మారింది. చూడాలి మరి.




# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మానవహారం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్సిసి సంయుక్తంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు అధ్యాపకులు “ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం” అని నినదిస్తూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ డాక్టర్ ధనంజయ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద గురి పెట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



# మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

**- మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవంలో మేయర్ ఎస్. అముద**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలని మేయర్ ఎస్ అముద చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గిరింపేటలో ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను శనివారం మేయర్ ఎస్ అముద ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజహసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాలు సమన్వయంతో, ఐక్యంగా పనిచేసే వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. డ్వాక్రా సంఘాలు బలోపేతం చేయడానికి ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంఘాలతో పాటు మహిళా సభ్యులు ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. అర్బన్ మార్కెట్లో మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన వివిధ రకాలైన స్టాల్స్ లను తిలకించారు. 40కు పైగా స్టాల్స్ లో న్యూట్రిషన్ ఫుడ్, వివిధ రకాల పేపర్ గ్లాసులు, ప్లేట్లు, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, డిజైనర్ దుస్తులు, అలంకరణ వస్తువులు, చేతితో తయారుచేసిన వివిధ రకాల వస్తువులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీఎంఎం రమణ, సీవోలు, ఆర్పీలు, పలువురు పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి బ్యారేజీని పరిశీలించిన సబ్ కలెక్టర్



**వాకాడు, మేజర్ న్యూస్:** పెంగల్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షంకు వాకాడు వద్ద స్వర్ణముఖి బ్యారేజ్ ని శనివారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘ వేంద్ర మీనా పరిశీలించారు. బ్యారేజ్ వద్ద సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఇరిగేషన్ డి ఈ ఆనంద్ ద్వారా వరద ప్రవాహం వివరాలు అడిగి తెలుసుకున్నారు, బ్యారేజ్ నందు నీరు ఎక్కువగా ఉండడంతో బ్యారేజ్ గేట్లు ఎత్తేమని దీంతో బ్యారేజ్ లో ఉన్న నీరు గేట్లు ద్వారా సముద్రానికి వెళుతుందని తెలిపారు, అదేవిధంగా వాకాడు చెరువు, కల్లూరు చెరువులను సబ్ కలెక్టర్ పరిశీలించారు, తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణ రావుల ద్వారా మండలంలోని సమస్యలను తెలుసుకున్నాడు, ముంపు ప్రాంతాలను అప్రమత్తంగా చేయాలని మండల స్థాయి అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకూడదని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆయన తెలిపారు. ఆయన వెంట తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణ రావు ఇరిగేషన్ డిఈ ఆనంద్, ఏఈ కృష్ణయ్య, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల రెవెన్యూ సిబ్బంది సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పెన్షన్ పంపిణీ చేసిన తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు

**కెవిబిపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి సూచనల మేరకు ఉదయం 5:30 గంటలకు ఎన్టీఆర్ భరోసా ఇంటి వద్దకే పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.సుబ్బయ్య ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జి మండల రామూర్తి , యూత్ వైస్ ప్రెసిడెంట్ యం బాలు, సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భారీ వర్షంలోనే పింఛన్లు పంపిణీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే భారీ వర్షంలో శనివారం ఎంపీడీవో అన్నపూర్ణ రావు చేతుల మీదుగా వృద్ధులకు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ 5,311 మంది లబ్ధిదారులు ఉండగా 90 శాతం పెన్షన్ కార్యక్రమం జరిగిందన్నారు, మండలంలోని 19 పంచాయతీలలో ఆయా సచివాలయాల సిబ్బంది చేత సకాలంలో లబ్ధిదారులకు వర్షం వస్తున్నా కూడా ప్రభుత్వ ఆదేశానుసారంగా వృద్ధులకు పంపిణీ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. అలాగే వాకాడు డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్ చేతుల మీదుగా కావలి రాగయ్య (90) అనే వృద్ధుడికి 4వేల రూపాయలు పింఛన్ అంద చేశారు. ఆయన వెంట సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ భాస్కర్ కూడా ఉన్నారు.

# చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి గురజాల జగన్‌కే సాధ్యం

**- ముఖ్యమంత్రి విజన్‌తో చిత్తూరు చరిత్రను మారుస్తున్న ఎమ్మెల్యే**

**- 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** వంద సంవత్సరాల పైగా చరిత్ర ఉన్న నియోజకవర్గం వైసిపి పాలనలో అభివృద్ధిలో వంద సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని అలాంటి పరిస్థితిలో ఉన్న చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగల సత్తా ఉన్న శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ అని 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి ఎన్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి మానస పుత్రిక అయినటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను చిత్తూరు డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు పార్టీ అధిష్టాన సూచనల మేరకు 32 వ డివిజన్ నందు ఉదయం 5 గంటల నుండి సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ కిషోర్ తోపాటు సచివాలయ సెక్రెటరీ షాహినూర్‌తో కలిసి వృద్ధులు, వితంతు వులు, వికలాంగులకు అందించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రికగా పేరుగాంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు అందించడం జరుగుతోంది. ముఖ్యమంత్రి విజన్ అందిపుచ్చుకొని చిత్తూరు నియోజకవర్గంలో ఉమ్మడి పార్టీల సహకారంతో చిత్తూరు డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో సైతం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందించడం జరుగుతోందని అన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధిలో చిత్తూరు శాసనసభ్యులు నిరంతరం కొత్త కొత్త ప్రణాళికలతో అధిష్టాన దృష్టికి తీసుకెళ్తూ ముమ్మర కృషిని కొనసాగిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో సైతం చిత్తూరు అభివృద్ధి పై గళమెత్తి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల రూపాయలను తీసుకొచ్చి, నగరవాసుల చిరకాల వాంఛ అయిన అడవి పల్లి రిజర్వాయర్ నీటిని చిత్తూరు తీసుకొస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైసిపి పాలనలో చరిత్ర కలిగిన చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధిలో వందేళ్లు వెనక్కు మళ్ళిందని అలాంటి చిత్తూరు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ స్ఫూర్తితో గురుజాల జగన్మోహన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై ముందుకు నడుస్తున్నారని అన్నారు. ఆయన ఆధ్వర్యంలోని చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి సాధించ గలుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. చిత్తూరు నియోజకవర్గంలో ఉమ్మడి పార్టీల ప్రజా ప్రతినిధులను కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కార్యదర్శులు హారిక, మోహన్ లతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్టీసీ డిప్యూటీ సిటిఎం భాస్కర్ రెడ్డి పదవీ విరమణ

**-తోటి అధికారులచే ఘనంగా వీడ్కోలు**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :** గత కొన్నేళ్లుగా తిరుపతి జిల్లా ఏపీఎస్ ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ హెూదాలో విధులు నిర్వహిస్తున్న ఎం. భాస్కర్ రెడ్డి శనివారం పదవీ విరమణ చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం నందు ఇంచార్జ్ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.జగదీష్ ఆధ్వర్యంలో పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిటిఎంను శాలువా, గజమాలతో సహచర అధికారులు,ఉద్యోగులు ఘనంగా సత్కరించారు.అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.జగదీష్ మాట్లాడుతూ..డిప్యూటీ సిటిఎం భాస్కర్ రెడ్డి ఇన్నాళ్లుగా సంస్థకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని 11 డిపోలకు చెందిన డిపో మేనేజర్లు,సూపర్వైజర్లు,జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ జి.నరసింహులు,ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ,తిరుమల డిపో మేనేజర్ పి.విశ్వనాథ్,రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో శనివారం వాకాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి సీఐ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల దశలోనే చదువు, క్రీడల్లోనే నైపుణ్యత సాధించాలని సూచించారు, ఇటీవల కాలంలో ముఠాలుగా ఏర్పడి విద్యార్థులను సర్వనాశనం చేస్తున్నారని అన్నారు, ఆ దిశలోనే విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ ఎక్సైజ్ నేరాలపై పూర్తిస్థాయిలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిఐ బాలకృష్ణ, ఎగ్ కానిస్టేబుల్ రాజయ్య, రాధాకృష్ణ, కానిస్టేబుల్స్ పి వెంకటేశ్వర్లు, రమణయ్య, పోలయ్య తదితరులు ఉన్నారు.





# గురజాడకు రంగస్థలి నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు 19వ వర్ధంతిని రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో శనివారం చిగోరా ఆధ్యా త్మిక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుజాల చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండాల గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని తెలిపారు. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో గురజాడ ఒకరని గుర్తు చేసారు. ఆయన ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిగోరా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు, రంగస్థలి సభ్యులు విజయభాస్కర్ రెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, రామలింగేశ్వర కుమార్, చిత్తరపు శేషగిరిరావు పాల్గొన్నారు.

# కోటలో పెన్షన్ల పంపిణీ

**కోట, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలనలో ఎవరైనా భర్త చనిపోతే పక్క నెలలోనే భార్యకు వితంతు పింఛను ఇచ్చేలా నిర్ణయం జరిగిందని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి చెప్పారు.కూటమి ప్రభుత్వం ద్వారా ప్రతినెలా ఒకటవ తేదీన పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా డిసెంబరు ఒకటవ తేదీన ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా పింఛన్లు పంపిణీ చేసే సందర్భంగా మాట్లాడుతూ గతంలో వైకాపా పాలనలో భర్త చనిపోతే సంవత్సరాల తరబడి భార్యకు వితంతు పింఛను మంజూరయ్యేది లేదని ఆ కారణంగా భర్తలు చనిపోయిన భార్యలు వేలాదిమంది వితంతు పింఛను రాక ఒకటిన్నర సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్నారని అలాంటిది నారా చంద్రబాబునాయుడు గారు పెద్ద మనసుతో తీసుకున్న నిర్ణయంతో ఎవరైనా భర్త చనిపోతే పక్క నెలలోనే పింఛను మంజూరు అవుతుందని వివరించారు.గత ఏడాదిన్నర కాలంగా భర్తను కోల్పోయి వితంతు మహిళలకు పింఛన్లు మంజూరు చేసేందుకు, 60 సంవత్సరాల పూర్తయిన వారికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేసేందుకు, వికలాంగ సదరం సర్టిఫికెట్ పొందిన వారికి వికలాంగుల పింఛను మంజూరు చేసేందుకు దరఖాస్తులు సచివాలయ సిబ్బంది ద్వారా స్వీకరించి జనవరి నెలలో కొత్త పింఛన్లు మంజూరు చేయడతాయని తెలిపారు.

# సీఎం మానస పుత్రిక ఏపీ ఫైబర్‌ను ప్రక్షాళన చేస్తాం

**ప్రైవేట్ సేవల కన్నా మెరుగైన సేవలందిస్తాం...**

**గత ఐదు సంవత్సరాలలో ఐదులక్షలు కనెక్షన్లకు పడిపోయినాయి**

**మా టార్గెట్ 50 లక్షలు కనెక్షన్ల... ఏపీ ఎస్ఎఫ్ఎల్ చైర్మన్ జీవీ రెడ్డి**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** 2017వ సంవత్సరంలో పేద మధ్యతరగతి కుటుంబాల వారికి తక్కువ ధరకు నాణ్యమైన ఇంటర్నెట్, ఛానల్స్, ఫోన్ కాల్స్ అందించుట కొరకు ఏర్పాటు చేసినదే ఏపీ ఫైబర్ నెట్ అని ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. శనివారం తిరుపతిలోని ఏపీ ఫైబర్ నెట్ కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మానస పుత్రిక అయినా ఏపీ ఫైబర్‌నెట్‌లో గతంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి ప్రక్షాళన చేస్తామని, గత ప్రభుత్వం 10 లక్షలు పైగా ఉన్నటువంటి ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్లను ఉద్దేశపూర్వకంగా ఎక్కువ ధరకు పెంచడం, కొన్ని చానల్స్‌ను తొలగించడం, ఆపరేటర్లను ఇబ్బంది పెట్టడం వంటి వివిధ కారణాలతో ఐదు లక్షల కనెక్షన్లకు పడిపోయాయని, ఏపీ ఫైబర్ నెట్ ను గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక పోగా, వివిధ దశలలో కొందరితో చేతులు కలిపి వస్తు సామాగ్రి కొనుగోలులో, నియామకాలలో చాలా అవినీతి జరిగిందని దీనిపైన విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసామన్నారు. కొంతమంది కేబుల్ ఆపరేటర్లతో పూర్తిస్థాయిలో పడిపోకుండా కొంతమేరకు ఏపీ ఫైబర్ నెట్‌ను తీసుకురావడం జరిగిందని, అలాగే వారి సమస్యలను కూడా పరిష్కరిస్తామని, ముఖ్యంగా ప్రైవేట్ కనెక్షన్లు కన్నా నాణ్యమైన, సరసమైన ధరలకు, ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్లను 50 లక్షల కనెక్షన్ వరకు తీసుకొస్తామన్నారు.

# స్వర్ణముఖి నదిలో లక్ష బిల్వ దళాలు, కుంకుమార్చన నిమజ్జనం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా లక్ష బిల్వార్చన కుంకుమార్చన నిమజ్జనాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో దేవస్థానం వేద పండితులు. పౌరోహితులు ఆధ్వర్యంలో లక్ష బిల్వ దళాలను కుంకుమార్చనను





స్వర్ణముఖి నదిలో శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్ ఏఓ లోకేష్ రెడ్డి సూపర్డెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణయాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిబాబు యాదవ్, దేవస్థానం పురోహితులు, వేద పండితులు, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యపు పందిరిపై ఆదిలక్ష్మి అలంకారంలో అలమేలుమంగ





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మూడోరోజు శనివారం ఉదయం ముత్యపుపందిరి వాహనంపై ఆదిలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. ముద్దులొలికించే ముత్యాలు అలిమేలుమంగకు ప్రీతిపాత్రమైనవి. స్వాతికార్తెలో వాన చినుకులు సాగరంలోని ముత్యపుచిప్పల్లో పడి మేలు ముత్యంగా రూపొందుతాయని, ఏనుగుల కుంభ స్థలాల్లో ఉంటాయంటారు. అటువంటి ముత్యాలను అమ్మవారి నవ్వులకు, చూపులకు, మాటలకు, సిగ్గులకు ప్రతీకలుగా అన్నమయ్య తన కీర్తనల్లో తెలియజేశారు. తెల్లని చల్లని ముత్యపు పందిరిపై ఊరేగుతున్న అలమేలుమంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి, కైవల్యం చేకూరుతుందని విశ్వాసం. మధ్యాహ్నం 12.30 నుండి 2.30గంటల వరకు శ్రీకృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, గంధంతో అభిషేకం చేస్తారు. కాగా సాయంత్రం 5.30 నుండి 6గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు సింహ వాహనంపై పద్మావతి అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు. వాహనసేవల్లో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈఓ శ్యామల రావు, జేఈఓ వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈఓ గోవిందరాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, చలపతి పాల్గొన్నారు.

















# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో ఒకటవ తేదీకి రావలసిన పింఛను ఎనిమిదో తారీకు ఆరో తారీకు వచ్చేది. కానీ ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పుడు ఒకరోజు ముందుగానే ఫించన్ అందిస్తున్నారు. డిసెంబర్ 1వ తేదీన ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ను ఒకరోజు ముందుగానే అవ్వ, తాతలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా పాకాల మండలం పాకాల పంచాయతీ గాంధీనగర్‌లో కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వం ముందు రోజు నవంబర్ 30వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ 100% పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పెంచిన పెన్షన్‌ను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలు సమస్యలు తెలిసినవారు కాబట్టే మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క రోజు ముందుగానే పెన్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కక్ష పూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**

1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**

1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**

1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## వేలూరుని పరామర్శించిన నెలవల



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి తండ్రి వేలూరు జనార్దన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం శిరసనంబేడు గ్రామానికి విచ్చేసి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి ని,మండల టీడీపీ నాయకులు వేలూరు హరి బాబు రెడ్డి ని పరామర్శించారు.వేలూరు జనార్దన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం శోక సంద్రంలో ఉన్న వేలూరు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, టిడిపి నాయకులు నేలవల్లి సిద్దులయ్య నాయుడు,నరేంద్ర యాదవ్,మదన్మోహన్ నాయుడు,శిరసనంభేటీ సుధాకర్ రెడ్డి మల్లు కృష్ణయ్య,మల్లు ప్రసాద్, గుంటపూడి రమణయ్య తదితరులు ఉన్నారు.

## టీడీపీ కీలక పాత్ర పోషాంచిన బాలాజీ రెడ్డి, సునీల్, ఖాదర్‌లకు ఎమ్మెల్యే ప్రోత్సాహాక బహుమతులు ప్రదానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ఆన్ లైన్ ద్వారా ప్రగతి పథం వైపు తీసుకెళ్లిన ముగ్గురు కార్యకర్తలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రోత్సాహాక బహుమతులను శనివారం అందించారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో చిట్టత్తూరు బాలాజీ రెడ్డి. ఖాధర్ బాషా. సునీల్ లకు సెల్ ఫోన్లను బహుమతిగా అందించి ప్రత్యేకంగా అభినందించారు.



నాడు భవిష్యత్తుకు గ్యారంటి నుంచి నేడు టీడీపీ సభ్యత్వం నమోదు వరకు ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో అధిక శాతం ఫలితాలను ఈ ముగ్గురు సాధించారు. ఆ మేరకు వీరిని అభినందించి ఈ బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు. రంగినేని చెంచయ్య నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ కు కృషి

**రేణిగుంట మేజర్ న్యూస్ :** డిసెంబర్ 4, 5 దక్షిణ మధ్య రైల్వే జరిగే ఎన్నికలు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సందర్భంగా బరిలో నిలిచిన కార్మిక సంఘాలు హోరా హోరీగా భారీ వర్షం పడుతున్న మద్దూర్ యూనియన్ సంఘాలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికుల దగ్గరకు వెళ్లి ప్రచారం చేపట్టారు. అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయ భాస్కర్,వర్క్ షాప్ డివిజనల్ సెక్రెటరీ బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో వర్క్ షాప్ లో అన్ని షాపులను సందర్శించి కార్మికులను కలిసి వాళ్ళ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం యూనియన్ కార్యాలయంలో సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో పోటీ చేసేందుకు ఐదు సంఘాలు పోటీ పడుతున్నాయని, ఇది ఇలా ఉండగా గత ఎన్నికలలో దండోరా మోగించిన ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రచారంలో ముందు దూసుకుపోతూ ఉందని రైల్వే కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఎప్పుడు ముందు ఉంటుంది నిత్యం కార్మికుల హక్కుల కొరకు పోరాడుతూ ఉంటుంది, కార్మికులపై పని ఒత్తిడిని తగ్గించేందుకు పోరాడడంలో మజ్దూర్ ముందుంటుందని రైల్వేలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నామని కార్మికుల పై పడుతున్న అధిక పని భారాన్ని తగ్గించేందుకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎస్ మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ బాబు, సదాశివరెడ్డి, ట్రెజరర్ ముని కుమార్,ఆఫీస్ బేరర్స్ కార్మికులు మహిళా కార్మికులు భారీగా పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ఉండాలి

**పెనుమూరు మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి అవసరమని పెనుమూరు ప్రభుత్వం జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శారద అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భయంకరమైన ఎయిడ్స్ వ్యాధిపట్ల విద్యార్థి, యువతకు అవగాహన ఉండాలన్నారు. హెచ్ఐవీ రక్తమార్పిడి, లైంగిక చర్యల కారణంగా వ్యాపిస్తుందని తెలిపారు. వ్యాధి నివారణకు అనేక మందులు వచ్చాయన్నారు. అంతేకాకుండా ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి, లైంగిక అదేవిధంగా సుఖ వ్యాధుల గురించి కూడా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ప్రసాద్ ఎయిడ్స్ అవగాహన దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ మరియు ర్యాలీ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉమాపతి . ఆంజనేయులు చంద్రబాబు, కళావతి ,శకుంతల ,మురుగన్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డిని పరామర్శించిన ఎంపీ మిథున్ రెడ్డి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డిని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పరామర్శించారు. శనివారం చిచ్చిలివారి పల్లిలో ఎంపీపీ తల్లి చిచ్చిలి చెంగమ్మ కర్మక్రియలకు హాజరై, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా పెద్దిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కుటుంబ పెద్దలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, భార్య చిచ్చిలి అరుణమ్మ, కుమారుడు ప్రశాంత్ రెడ్డి ని పరామర్శించారు. చిచ్చిలి చెంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నూలు రెడ్డెప్ప, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, వైఎస్ఆర్సీపీ నాయకులు రాం ప్రసాద్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి, గుండ్లూరు రామచంద్రా రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, శ్రీనాథ నాయుడు, బాలాజీ, కోటా వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, రకీబ్, అల్లాబక్షు, ఎల్. మహబూబ్ బాషా, హరిక్రిష్ణా రెడ్డి, సురేంద్ర నాయుడు, బాబు, బషీర్, కుమార్ రెడ్డి, గురు, ఉమాపతి రెడ్డి, ఐడియా కాలేషా, కోటా వెంకటరమణ, సైపుల్లా ఖాన్, ఓబులేషు, మంజూర్, గురు, జాకీర్, నిజాముద్దీన్, మస్తాన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 6న తిరుమలకు ఎమ్మెల్యే ఆకేపాటి మహా పాదయాత్ర

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** లోకకల్యాణార్థం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఈనెల 6 తేదీన రాజంపేట నుంచి తిరుమలకు మహా పాదయాత్ర చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శంకరయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహా పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక గోవింద మాల ధరించి వేలాదిమంది భక్తులచే రాజంపేట మండలం ఆకేపాడు నవోదయ కాలనీ వద్ద ఉన్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయం నుంచి తిరుమలకు మహా పాదయాత్ర చేపట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇందులో భాగంగా 22వ మహా పాదయాత్ర గా ఈనెల ఆరో తారీకు మధ్యాహ్నం రెండు గంటలకు యమహా పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అదే రోజు రాత్రి రాజంపేట అశోక గార్డెన్స్ చేరుకుని అక్కడ బస చేసి మనసిటి రోజు ఏడో తారీఖున ఉదయం 4 గంటలకు మహా పాదయాత్ర ప్రారంభిస్తారున్నారు. అక్కడ నుంచి అనంతరాజుపేట హార్టి కల్చర్ కళాశాలలో బస చేసి ఎనిమిదో తేదీ ఉదయం 4:30 గంటలకు తిరిగి పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఈ పాదయాత్ర కుక్కల దొడ్డి వద్దనున్న కేశవరెడ్డి స్కూల్ వద్దకు చేరుకుని అక్కడ భక్తులచే బస చేసి 9వ తేదీ ఉదయం 6 గంటలకు అన్నమయ్య నడిచిన కాలిబాట నుండి మహా పాదయాత్రగా తిరుమల కు చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహా పాదయాత్రలో పాల్గొని స్వామివారి భక్తులందరికీ ఉచితంగా మాలలు ధరింపజేసి గోవింద నామ స్మరణలతో మహా పాదయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో చేపడతారన్నారు. ఈ యాత్రలో శ్రీవారి భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు అనంత పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు.




## ఎయిడ్స్‌పై అవగాహనా కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రపంచఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 1 న ప్రపంచఎయిడ్స్ దినోత్సవం జరుపుకుంటామని, హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్(హెచ్.ఐ.వి) అనేది అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సింద్రోమ్ (ఏయిడ్స్)కి కారణమయ్యే వైరస్. ఒక వ్యక్తికి హెచ్.ఐ.వి. సోకినప్పుడు, వైరస్ దాడి చేసి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుందని రోగనిరోధక వ్యవస్థ బలహీనపడటం వలన, వ్యక్తి ప్రాణాంతక అంటువ్యాధులు, క్యాన్సర్లను పొందే ప్రమాదం ఉందని. అలా వచ్చినప్పుడు ఆ జబ్బును ఎయిడ్స్ అంటారు. ఒక వ్యక్తికి వైరస్ సోకిన తర్వాత, అది జీవితాంతం శరీరంలోనే ఉంటుందని. తీవ్రమైన హెచ్.ఐ.వి సంక్రమణకు సంబంధించిన లక్షణాలు ఫ్లూ లేదా ఇతర వైరల్ వ్యాధుల మాదిరిగానే ఉంటాయని.జ్వరం మరియు కండరాల నొప్పులు తలనొప్పిజి, గొంతు నొప్పి, రాత్రి చెమటలు, ఈస్ట్ ఇన్ఫెక్షన్ తో సహా నోటి పుండ్లు,వాపు శోషరస,గ్రంథులు,అతిసారం,చాలా మందికి హెచ్ఐవీ,సోకినప్పుడు ఎలాంటి లక్షణాలు కనిపించవని. తీవ్రమైన హెచ్.ఐ.వి సంక్రమణ కొన్ని వారాల నుండి నెలల వరకు దీర్ఘకాలిక లేదా లక్షణరహిత హ్యూమన్ ఇమ్యూనో డెఫిషియన్స్ వైరస్ ఇన్ఫెక్షన్ గా మారుతుందని. ఈ దశ 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉంటుందని. ఈ కాలంలో, వ్యక్తి తనకు హెచ్ఐవి ఉందని అనుమానించడానికి ఎటువంటి కారణం లేకపోవచ్చు, కానీ వారు ఇతరులకు వైరస్ వ్యాప్తి చేయవచ్చునని.వారికి చికిత్స చేయకపోతే, దాదాపుగా హెచ్ఐవి సోకిన వారందరికీ ఎయిడ్స్ అభివృద్ధి చెందుతుందని. కొంతమందికి ఇన్ఫెక్షన్ వచ్చిన కొన్ని సంవత్సరాలలో ఎయిడ్స్ వస్తుందని. ఇతరులు 10 లేదా 20 సంవత్సరాల తర్వాత కూడా పూర్తిగా ఆరోగ్యంగా ఉంటారని.ఎయిడ్స్ ఉన్నవారిలో హెచ్ఐవి వల్ల రోగనిరోధక శక్తి దెబ్బతింటుందని. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులలో అసాధారణమైన ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం వారికి చాలా ఎక్కువ. ఈ ఇన్ఫెక్షన్‌లను అవకాశవాద అంటువ్యాధులు అంటారు మరియు శరీరంలోని ఏదైనా భాగాన్ని ప్రభావితం చేయవచ్చునని. ఇవి దీని వలన సంభవించవచ్చునని,మనకు దగ్గరలో మదనపల్లి జిల్లా ఆసుపత్రి,పుంగనూరు ఏరియా ఆసుపత్రులు ఉన్నాయని,ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా పరిక్షలు నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలాజి,అధ్యపక బృందం,వైద్యసిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




## మండలంలో 95శాతం పెన్షన్ల పంపిణీ

**తడ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ లో భాగంగా శనివారం ఎంపీడీఓ ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్నీ పంచయితీలలోవున్న 5936 మంది పెన్షన్ దారులకు 2 కోట్ల 52 లక్షల 12 వేల 500 రూపాయలు ప్రభుత్వం విడుదుల చేయగా అందులో 5640 మంది లబ్ధిదారులకు అందించామని భారీవర్షాలు సైతం లెక్కచేయకుండా తన సిబ్బందితో కలిసి పెంక్షణ్ లు పంపిణీ చేశారు. వర్షాలు కారణంగా సర్వర్ స్లో కావడంతో మొత్తం మందికి ఇవ్వలేక పోయామని మిలిన వారికి సోమవారం పంపిణీ చేస్తామని ఎంపీడీఓ తెలిపారు.



## రోడ్డు పనులు చేయించాలని గ్రామస్థుల వినతి

**పలమనేరు మేజర్ న్యూస్ :** గంగవరం పంచాయతీ పరిధిలో మూడు కిలోమీటర్ల మేర రోడ్డు గుంతల మయంగా మారి ఇబ్బందికరంగా ఉందని రోడ్డు పనులు చేయించాలంటూ గంగవరం పంచాయతీ వాసులు శనివారంఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గంగవరం పంచాయతీ పరిధిలోని కూర్నిపల్లి,కొత్త ఇండ్లు చీళ్లవారిపల్లి, వి.రామాపురం, తమ్మిరెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లేదారి అద్వాన స్థితికి చేరుకుందన్నారు. రోడ్డుకుచించుకు పోవడమే గాక గుంతల మాయంగా తయారైందని ఈ రహదారి గుండా ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు. కాబట్టి రోడ్డును బాగు చేయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యేకు విన్నవించిన వారిలో గంగవరం మండల వాసులు ప్రసాద్ నాయుడు,మురళి, ఆనంద,విజయ్ కుమార్ త్రిమూర్తి, చంద్రయ్య, పాండు, శ్రీనివాసులు తదితరులున్నారు.



## ఫెంగాల్ తుఫాన్ నేపత్యం లో ప్రతి అధికారి అందుబాటులో ఉండాలి

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** నైరుతి బంగాళాఖాతం మీదుగా ఫెంగాల్ తుఫాన్ నేపథ్యంలో మండల యంత్రాంగం అప్రమత్తం అవ్వాలని వాతావరణ శాఖ వారి హెచ్చరికలతో జిల్లాలో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యం లో జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లో ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తాహాశిల్దార్ అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తాహాశిల్దార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల వారీగా చెరువుల కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని,వాగులు వంకలు కాలువల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మండల, సచివాలయ,గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందు బాటులో ఉండాలని ఆదేశించారు.వ్యవసాయ,ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.అధిక వర్షాల కారణంగా మండలంలో ఎక్కడా పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు పాడి రైతులకు అవగాహన పెంచాలని వాటి సంరక్షణ బాధ్యత పూర్తిగా చూసుకునేలా తెలియజేయాలని మండల పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులనునిర్వర్తించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి మండలం లోని పీ హెచ్ సి లలో సకాలంలో డాక్టర్లు వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని ,ఈ దిశగా పనిచేయాలని వి.ఆర్.ఓ లను ఆదేశించారు. పూరి గుడిసెలు, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అక్కడ వారిని పునరావాస కేంద్రాలకు తరలించేలా సమీపంలోని పాఠశాలలు, కళాశాలలను పునరావాస కేంద్రాలుగా గుర్తించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. జిల్లా లో భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల యంత్రాంగం అప్రమత్తంగా ఉండడంలో భాగంగా గ్రామపంచాయతీల వారీగా కల్వర్టులు, బ్రిడ్జిలు, కాజ్ వే ల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండలం లోగల అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



## కథలు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి -పీ తులసి నాదం నాయుడు

**పలమనేరు మేజర్ న్యూస్ :** కథలు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాధం నాయుడు పేర్కొన్నారు శనివారం స్థానిక గురుకుల బాలికల పాఠశా లలో డాక్టర్ హరికిషన్ రచించిన చిలక ముక్కు చిన్నోడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లల్లో కథలు చదివే అలవాటు ప్రోత్సహించాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చే సిన సిఐ భాస్కర్ మాట్లాడుతూ.... చిన్నతనములో కథలు పద్యాలు నేర్చుకుంటే పెద్దయ్యాక విలువలతో కూడిన జీవితం గడుపుతా రన్నారు. అనంతరం పలమనేరు బాలాజీ మాట్లాడుతూ.... డాక్టర్ హరికిషన్ తన 75వ పుస్తకమును తులసీనాదమునాయుడుకు అంకిత ఇవ్వడం చాలా గొప్ప విషయం అన్నారు. నిరంతరం చదివే అలవాటు ఉన్నవారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు.అనంతరం రచయిత హరికిషన్ మాట్లాడుతూ... తెలుగు భాషకు నిరంతరం సేవ చేస్తున్న తులసి నాదం నాయుడు కు తన చిలుక ముక్కు చిన్నోడు పుస్తకాన్ని



అంకితం ఇవ్వడం తనకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా రచయితలను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, మాధవరెడ్డి, బాలాజీ,ఆనందబాబు, సీఐ భాస్కర్, వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రశాంతి, సంస్థ కార్యదర్శి పుష్ప, శ్రీనివాసులు,కన్నయ్య నాయుడు, జెటిడి ధనంజయ, తాతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పూతలపట్టు ఎమ్మెల్యే చే కాణిపాకం దేవస్థానం 2025 నూతన సంవత్సర న్యాలెండర్లు ఆవిష్కరణ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంకు సంభందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్లు ను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ చేత శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలోఅలాట ఈవో పట్టేం గురుప్రసాద్, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు,కాణిపాకం ఆలయ మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మెన్,మణినాయుడు, హరిబాబు నాయుడు, ఐరాల మండల టిడిపి కన్వీనర్ వి.గిరిధర్ బాబులతోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## తక్కువ ధరకే ఏపి ఫైబర్ నెట్వర్క్ సేవలు - ఛైర్మెన్ జి.వి. రెడ్డి

**రేణిగుంట మేజర్‌న్యూస్:** పేద, మద్య తరగతి ప్రజలకు ఇంటర్నెట్, కేబుల్ కనెక్షన్, ల్యాండ్ ఫోన్ లను అతి తక్కువ ధరకే అందించే దిశగా ఏపి ఫైబర్ నెట్వర్క్ సేవలు ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్వర్క్ ఛైర్మెన్ జి.వి. రెడ్డి తెలిపారు. శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. 2019 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేవలం రూ.199 రూపాయలతో 10 లక్షల ఇంటర్నెట్, ల్యాండ్ ఫోన్, కేబుల్ కనెక్షన్ సదుపాయం కల్పించారని తెలిపారు. ఏపీ ఫైబర్ నెట్ ద్వారా రానున్న రోజుల్లో 50 లక్షల ఫైబర్ నెట్వర్క్ కనెక్షన్లు ఇచ్చే విధంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. జియో , ఎయిర్టెల్ నెట్వర్కుల కంటే కూడా ఫైబర్ నెట్వర్క్ ద్వారా నాణ్యమైన సేవలు వినియోగదారులకు అందించేల కృషి చేస్తున్నామని తెలిపారు. నెట్వర్క్ సమస్యలు, సెటప్ బాక్స్ సమస్యలు తలెత్తితే త్వరితగతిన పరిష్కరించేలా సర్వీస్ సెంటర్లని ఏర్పాటు చేసి కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపడుతామన్నారు. అతి తక్కువ ధరకే ఎంటర్టైన్మెంట్ ఛానల్స్ అన్నిటిని కూడా ఫైబర్ నెట్ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమల శ్రీవారికి తాము చేయగలిగిన సేవలో భాగంగా టీటీడీ సంస్థలకు ఫైబర్ నెట్ సదుపాయాలను కల్పించడానికి గౌరవ ముఖ్యమంత్రిని సంప్రదించి తగు చర్యలు చేపడతామని తెలిపారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం

**పలమనేరు మేజర్ న్యూస్ :** వాన్ని పురస్కరించుకొని స్థానిక వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని సంయుక్త కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎయిడ్స్ కు మందు లేదన్నారు.నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకుబహుమతులు ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థులచే పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్.సి




సమన్వయకర్తడాక్టర్ జయశంకర్, వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, సీనియర్ అధ్యాపకులుడాక్టర్ చిదంబరం, డాక్టర్ నవనీశ్వరయ్య, కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు, ఎన్ సి సి అధికారి బాలాజీ,అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగా సమస్యల పరిష్కారానికి ఏబీఆర్ఎస్ఎం వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఏపీలోని కేంద్ర రాష్ట్ర విశ్వ విద్యాలయాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలోని అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వైస్ చైర్మన్, ఐసిఎస్ఎస్ఆర్ ఇన్చార్జి చైర్మన్, ప్రొఫెసర్ దీపక్ కుమార్ శ్రీవాస్తవను కలిసి వినతి అందజేశారు. ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు వైవి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాల యాలలోని ఖాళీగా ఉన్న అధ్యాపకుల స్థానాలను భర్తీ చేయాలన్నారు. అలాగే 17 విశ్వవిద్యాలయాలకు పూర్తి సమయ ఉపకు లపతులను నియమించాలని కోరారు. విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న పరి శోధక విద్యార్థులకు యుజిసి, ఐసిఎస్ఎస్ఆర్, ఐసి హెచ్ఆర్, డిఎస్టి వంటి సంస్థల ఇస్తున్న ఉపకార వేతనాలను కేంద్ర విశ్వవిద్యాలయాల పరిశోధక విద్యార్థులతో సమానంగా కేటాయించా లన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌కు ప్రస్తుతమున్న 12 సంవత్సరాల సర్వీసును 9 సంవత్సరాలకు కుదిం చాలని, నూతన జాతీయ విద్యా విధానంపై అధ్యాపకు లకు సరైన అవగాహన కల్పించే విధంగా నిర్బంధ శిక్షణను ఏర్పాటు చేయాలన్నారు. యూజీసీ లో మేజర్ రీసర్చ్ ప్రాజెక్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉన్నత విద్యాసంస్థల్లో అధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్ స్కీం కింద తప్పనిసరిగా సరైన సమయంలో పదోన్న తులు కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వైస్ చైర్మన్ శ్రీవాస్తవ ఈ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ విధానంతో విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులకు రీసెర్చ్ రిఫరెన్స్ జర్నల్స్ ఉచితంగా అందుబాటులోకి వస్తాయని, సింగిల్ విండో విధానం ద్వారా ఒకేసారి అనేక రిఫరెన్సులను సరి చూసుకోవచ్చని తెలియజేశారు.



## ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో ముందస్తు జాగ్రత్త చర్యలు.

**నాయుడుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

నాయుడుపేట తహసిల్దార్ మాగర్ల రాజేంద్ర.



గత రెండు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ నేపథ్యంలో నాయుడుపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా నాయుడుపేట తహసిల్దార్ మాగర్ల రాజేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రాజేంద్ర మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ, మున్సిపల్,పోలీస్ శాఖ,మండల ప్రజా పరిషత్ అధికారులతో ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.తుఫాన్ నేపథ్యంలో ఎవరు కూడా బయటికి రాకుండా ఇంటి వద్ద ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో మా అధికారులు పర్యటించి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తామన్నారు.